క్లుప్తంగా

నేడు శక్తి కేంద్రం సభ

నల్లగొండ టూటౌన్ : 'ప్రజా గోస-బీజేపీ భరోసా' శక్తి కేంద్రం సభ నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లిలో శుక్రవారం నిర్వహించనున్నట్లు బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చర్లపల్లి గణేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలోగా హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.మనోహర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

సామూహిక సీమంతాలు



సీమంతం నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

మర్రిగూడ : మండలంలోని కొట్టాల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రజిత, ఆశ కార్యకర్త దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి

కేతేపల్లి : వరి సాగులో రైతులు ఎప్పటికప్పుడు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం సూచించారు. మండలంలోని గుడివాడ గ్రామంలో యాసంగి సీజన్‌లో రైతులు సాగు చేసిన వరి పొలాలను గురువారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. పొలంలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా యూరియాను తగిన మోతాదులో వేయాలన్నారు. ఎరువులు వేయడం, పురుగు మందుల పిచికారీపై సందేహాలుంటే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ రవి, రైతులు సతీష్, యాదగిరి, జానకిరాములు, రాము పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



మెటీరియల్ అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చండూరు : చండూరు మండల పరిధిలోని పుల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్‌ను ఫౌండేషన్ సభ్యులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీ మహేష్ పిన్నింటి నరేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి , వీరమళ్ల కార్తీక్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : కొంపల్లి, పలివెల, మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్‌ను ఫౌండేషన్ సభ్యులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, వీరమళ్ల కార్తీక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

నకిరేకల్ : జీవకోటి మనుగడకు ముప్పు కలిగించే జన్యు మార్పిడి ఆహార పంటలను నిలువరించాలని కోరుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నకిరేకల్‌లో గురువారం సాయంత్ర చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా జన్యు మార్పిడి ఆహార పంటలు-ప్రమాదాలు అనే అంశంపై చర్చించారు. అనంతరం ప్రచార కరపత్రాలను మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, ఉద్యానవన అధికారి రావుల విద్యాసాగర్, వేదిక అధ్యక్షుడు బిచినేపల్లి శ్రీనివాస్‌రావు, ఆర్.రఘు, వంటెపాక నగేష్, కోకిల, శ్రీలత పాల్గొన్నారు.

18న ఉప్పలగట్టు జాతర

చండూరు(గట్టుప్పల) : ఈ నెల 18న గట్టుప్పల మండల పరిధిలోని ఉప్పలగట్టులో జరిగే జాతరను విజయవంతం చేయాలని జాతర కమిటీ సభ్యులు కోరారు. గురువారం గట్టుప్పల మండల కేంద్రంలో జాతర పోస్టర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు. 18న రాత్రి 9 గంటలకు అఖండ జ్యోతి ప్రజ్వలన, 10 గంటలకు పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవం, 19న మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పురాణ మఠం శివానందం, విద్యాసాగర్, జెల్ల షణ్ముఖీ, జెల్లా మారయ్య, జెల్ల సూర్యాకాంతం, జగన్నాథం, మధుసూదన్, వెంకటేశం, యోగానందం, నాగరాజు, నగేష్, ప్రభాకర్, వెంకటేశం ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

అభివృద్ధికి అడ్డంకిగా ఆక్రమణలు

- భైరవునిబండలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ. 1.19 కోట్లు మంజూరు
- ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న ఆక్రమణదారులు



జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రహరీ నిర్మించకుండా పందిళ్లు వేసిన ఆక్రమణదారులు



భైరవునిబండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బునాది దశలోనే నిలిచిపోయిన ప్రహరీ నిర్మాణం

శాలిగౌరారం : అటు రాజకీయ ఆధిపత్యపోరు.. ఇటు ఆక్రమణదారుల ఇష్టారాజ్యం వెరసి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అడ్డంకిగా మారాయి. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినా అధికారుల నిర్లక్ష్య వైఖరితో పాఠశాల అభివృద్ధి పనులు »ఎక్కడ వేసిన గొంగలి అక్కడే«అనే చందంగా మారింది. మండలంలోని భైరవునిబండ ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాలల పరిస్థితి ఇది.

పాఠశాల అభివృద్ధికి రూ.1.19 కోట్లు మంజూరు

రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు-మనబడి' కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మండలంలోని భైరవునిబండ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి రూ.1.19 కోట్ల నిధులు మంజూరు చేసింది. అందులో ప్రాథమిక పాఠశాలకు రూ. 45.40 లక్షలు, ఉన్నత పాఠశాలకు రూ.73.40 లక్షలు మంజూరు చేసింది. ప్రాథమిక పాఠశాలకు మంజూరు చేసిన రూ. 45.40 లక్షల నిధుల్లో ప్రహరీ నిర్మాణానికి రూ.21 లక్షలు, మేజర్, మైనర్ పనులు, విద్యుత్, తాగునీటి సరఫరాకు రూ. 10 లక్షలు, వంటగది, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 14.40 లక్షలు కేటాయించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలకు మంజూరుచేసిన రూ. 73.40 లక్షల నిధుల్లో ప్రహరీ నిర్మాణానికి రూ.35 లక్షలు, మేజర్, మైనర్ పనులు, విద్యుత్, తాగునీరు సరఫరాకు రూ.10 లక్షలు, వంటగది, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.14.40 లక్షలు, డైనింగ్‌హాల్ నిర్మాణానికి రూ.14 లక్షలు కేటాయించారు. ప్రహరీ నిర్మాణం మినహా మిగిలిన పనులు కొనసాగుతున్నాయి. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు సంబంధించి రూ.56 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణం మాత్రం పాఠశాల స్థల ఆక్రమణదారుల వల్ల ముందుకు సాగడంలేదు.

ఆధిపత్యపోరే అభివృద్ధిని అడ్డుకుంటుందా..

పాఠశాల అభివృద్ధి పనులను ఓ ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన సర్పంచ్ చేపడుతుండగా, పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన వారికి మరో ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన స్థానిక నేతలు అండగా ఉన్నారనేది ప్రజల వాదన. ఇటీవల ఇదే అంశంపై వాట్సాప్ గ్రూపుల్లో ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకోవడం ఆధిపత్య పోరుకు నిదర్శనంగా నిలిచింది.

మండలస్థాయి నుంచి మంత్రి వరకు వినతులు

భైరవునిబండ ప్రభుత్వ పాఠశాలల స్థలం ఆక్రమించడంతోపాటూ ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక సర్పంచ్ దండ రేణుకఅశోక్‌రెడ్డి మండలస్థాయి నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వరకు వినతిపత్రాలను అందజేసినట్లు వెల్లడించారు. కానీ ఏ ఒక్కరూ స్పందించకపోవడంతో పాఠశాల అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని వాపోయారు. దీంతో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించినట్లు సర్పంచ్ తెలిపారు.

పాఠాలు చెప్పేది వదిలి పశువులను వెళ్లగొట్టాల్సి వస్తుంది



పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పాఠశాల ఆవరణలోకి విచ్చలవిడిగా పశువులు, మేకలు, గొర్రెలు వస్తున్నాయి. యజమానులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. దీంతో విద్యార్థులకు పాఠాలు చెప్పేది వదిలి, పశువులు, మేకలు, గొర్రెలను వెల్లగొట్టే పనిచేయాల్సి వస్తోంది.

– శ్రీనివాసులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

పోలీసులకు ఫిర్యాదు చేశాం



పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పక్కనున్న ఇళ్లవారు ఇప్పటివరకు పాఠశాల స్థలాన్ని వాడుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఆక్రమణలు చేస్తున్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశాం.

– శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్, శాలిగౌరారం

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



కట్టంగూర్ : పిట్టంపల్లిలో మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

కట్టంగూర్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని పిట్టంపల్లి, భాస్కర్లబావి, ఇస్మాయిల్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు, రైతులకు ఒకేసారి రుణమాఫీ, ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి సుంకరబోయిన నర్సింహ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలు, మాజీ సర్పంచ్ గౌర నర్సింహ, మహేశ్వరం నాగేష్, అమరోజు నర్సింహ, బొడ్డుపల్లి సైదులు, ముక్కాముల శేఖర్, కక్కిరేణి సైదులు, పులకరం శ్రీను, పల్నాటి వెంకట్‌రెడ్డి, గాదెపాక మధు, కత్తుల హరి, సురేష్, రాజు, రాములు, కిరణ్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి



నకిరేకల్ : తాటికల్ రోడ్డులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న దైద రవీందర్

నకిరేకల్ : ఎస్సీలకు దళిత బంధు ఇస్తామని మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ పిలుపునిచ్చారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గురువారం నకిరేకల్‌లోని 17వ వార్డులో ఆయన పర్యటించారు. ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలుచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గాజుల సుకన్యశ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు ముద్దం విజయ్, చెనగాని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల అరెస్ట్

శాలిగౌరారం : పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న ధర్నా నేపథ్యంలో మండలంలోని సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేశారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయినవారిలో సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, సిరుపంగి రాములు, కల్లూరి లింగయ్య, మక్క బుచ్చిరాములు, బట్ట లింగప్రసాద్, పెండెల ప్రశాంత్‌లు ఉన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు చల్లం పాండురంగారావులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



నల్లగొండలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 10 నుంచి 25వ తేదీ వరకు నల్లగొండ పట్టణంలో శక్తి కేంద్రాల బహిరంగ సభలు నిర్వహించాలని అన్నారు. చర్లపల్లి నుంచి శక్తి కేంద్రాల సభలు ప్రారంభమవుతాయని, పట్టణంలో 50 ప్రధాన కూడళ్లలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభల్లో కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లెబోయిన శ్యాంసుందర్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, దాయం భూపాల్‌రెడ్డి, యాదగిరాచారి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, చింతా ముత్యాల్‌రావు, బొజ్జ నాగరాజు, సిద్దు, కంకణాల నాగిరెడ్డి, చర్లపల్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

చిట్యాల : పేదల ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పథకాలను బీజేపీ కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్ అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల, వెంబావి గ్రామాల్లో గురువారం జరిగిన బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉరుమడ్ల, వెంబావి గ్రామాల్లోని 91వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఉయ్యాల లింగస్వామి, 92వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఈదుల పవన్, 93వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మకంటి రాము ముదిరాజ్‌లతో పాటు 22 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పల్లపు బుద్ధుడు, ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్, పామనగుండ్ల వెంకన్నగౌడ్, పల్లపు ఇస్తారు, పల్లపు బజారు, పాలకూరి వెంకన్న, జన్నపాల జగన్, గురిజ వెంకన్నగౌడ్, కొంపెల్లి శివ పాల్గొన్నారు.

మునుగోడులో బీజేపీకి ఆదరణ ఉంది

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో బీజేపీకి మంచి ఆదరణ ఉందని బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం అన్నారు. గురువారం చండూరులో బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మునుగోడులో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. మండల అధ్యక్షుడు కాసాల జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, సర్పంచులు కొండారెడ్డి వెంకట్‌రెడ్డి, అబ్బనబోయిన లింగయ్య, కొరిమి ఓంకారం, మేకల వెంకన్న, ఎంపీటీసీలు పల్లె వెంకన్న, చేపూరి యాదయ్య, రైతు సహకార సంఘం డైరెక్టర్ కట్ట భిక్షం, మండల ప్రధాన కార్యదర్శులు నకిరేకంటి లింగస్వామి, ముదిగొండ ఆంజనేయులు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాసుక వెంకట్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున, పిన్నింటి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



కేతేపల్లిలో జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చిట్యాల : నకిరేకల్‌లో ఈ నెల 12వ తేదీన ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం కోరారు. చిట్యాలలో గురువారం జాబ్ మేళా ప్రచార పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రచార పోస్టర్లపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడంతో ఉద్యోగాలకు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంతేకాకుండా జాబ్ మేళా రోజునే ఎంపికైన వారికి ఉద్యోగ నియామక పత్రాలను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, బట్టు అయిలేష్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, తాడూరి చంద్రం, గోపగోని నర్సింహ, గోలి గణేశ్, నూతి సైదులు, అద్దెల సుధీర్‌రెడ్డి, కొల్లోజు శ్రీనివాస్, సల్లా రాజు, తెల్లూరి సైదులు, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఈ నెల 12న నకిరేకల్‌లో మెగా జాబ్‌మేళా

కేతేపల్లి : నకిరేకల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ఈ నెల 12న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గుత్త మాధవరెడ్డి తెలిపారు. గురువారం కేతేపల్లిలో జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్లను బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుమారు 80 కంపెనీలతో 8000 ఉద్యోగాలకు పైగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెవిటి, మూగ, దివ్యాంగులకు కూడా అవకాశం ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జటంగి ముత్తమ్మ, బీఆర్‌ఎస్ నాయకులు బీరం జాన్‌రెడ్డి, ఎ.వీరాచారి, బి.రవి, ఎ.వెంకట్‌గౌడ్, మాందాసు పరుషయ్య, వి.అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామగిరి(నల్లగొండ) : బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ గురువారం తిప్పర్తి మండలంలో పలు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. తిప్పర్తి మండల కేంద్రం సైదాబావిగూడెంకు చెందిన మృతుడు ఏశబోయిన అంజయ్య యాదవ్ కుటుంబానికి రూ.10 వేలు, మండలంలోని మర్రిగూడెంలో మృతుడు బొంగరాల లింగయ్య కుటుంబానికి రూ.10 వేలు, నూకలవారిగూడెంలో మృతుడు నూకల పరమేష్ కుటుంబానికి రూ.10 వేలు, అందజేశారు. అదేవిధంగా జంగారెడ్డిగూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న ముచ్చపోతుల నాగయ్యకు రూ. 10 వేలు, ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఏశబోయిన కృష్ణారావు, లింగయ్య, ఆవుల జానయ్య, బద్దం సైదులు, ముంత మహేష్, సింగం గణేశ్, బత్తుల వెంకటేశ్వర్లు, కొత్త రవీందర్, కొత్త శ్రీశైలం, నూకల వెంకన్న, గంట రవి తదితరులు ఉన్నారు.

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని అన్నారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తీగల నాగరాజు అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ గురువారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. వెంకటేశ్వర్లు, ఇంద్రకుమార్, రవీందర్, గురువయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి పరిధిలోగల తానెదారుపల్లి గ్రామానికి చెందిన సిరిసాల రమేష్ ఇటీవల మృతిచెందారు. గురువారం ఆ గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ యువత కలిసి రమేష్ తల్లిదండ్రులు సిరిసాల ముత్తయ్య-ముత్తమ్మలకు రూ.21,500 ఆర్థిక సహాయం అందజేశారు.

ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని అడ్డుకుంటాం



సమావేశంలో మాట్లాడుతున్న సత్యం

మునుగోడు : ప్రజల ప్రాణాలను హరించే కాలుష్య ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను అడ్డుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మండలంలోని కిష్టాపురం గ్రామ శివారులో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులను అడ్డుకునేందుకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ఏర్పాటుచేస్తే మండలంలోని అనేక గ్రామాల్లో జల, వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ కర్నాటి స్వామి, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జక్కలి శ్రీను, జాల వెంకన్నయాదవ్, గుర్రం సత్యం, తాటికొండ సంతోషసైదులు, గుర్రాల పరమేష, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, బొల్గూరి లింగయ్య, ఈద నిర్మలశరత్‌బాబు, పోలగోని విజయలక్ష్మిసైదులు, మారగోని అంజయ్యగౌడ్, చాపల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలు నివారించాలని ధర్నా



సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

నకిరేకల్ : కరెంటు కోతలు తీర్చాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట గురువారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈధర్నాలో బీజేపీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 24 గంటల కరెంటు ఇస్తున్నామని ప్రభుత్వం రైతులను మభ్యపెడుతోందన్నారు. వారం రోజులనుంచి కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరెంట్ కోతల కారణంగా పొలాలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి కిశోర్‌రెడ్డి, రామ్మూర్తి, నర్సింగ్ సోమేశ్వర్, లక్ష్మణరావు, పుట్ట జానయ్య, బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి నాగరాజు, పెద్ది కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కడపర్తి సబ్ స్టేషన్ ముట్టడి

విద్యుత్ కోతలను నిరసిస్తూ మండలంలోని కడపర్తి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం రాత్రి రైతులు ముట్టడించారు. వారం రోజులుగా విద్యుత్ కోతలు విధించడంతో వరి పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహించిన రైతులు.. సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా ఫీడర్లను బంద్ చేయించారు. దీంతో ఆరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ సమాచారం తెలుసుకున్న నకరేకల్ ఎస్‌ఐ రంగారెడ్డి సబ్‌స్టేషన్ వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడారు. ఓ దశలో రైతులకు, పోలీసులు మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ సమాచారాన్ని విద్యుత్ ఏడీ దృష్టికి తీసుకెళ్లారు. కోత లేకుండా చూస్తామని ఏడీ హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెర్వుగట్టులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, చెర్వుగట్టు సర్పంచ్ బాలకృష్ణ, ఎంపీటీసీ పుల్లంల ముత్తయ్య, కోఆప్షన్ సభ్యులు వాజీద్, రామకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

మైనార్టీ స్కూల్‌ను తరలించొద్దు



ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్ : నకిరేకల్‌లోని గురుకుల మైనార్టీ స్కూల్‌ను తరలించవద్దని కోరుతూ గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ మాట్లాడుతూ నకిరేకల్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న నేతలు గురుకుల మైనార్టీ స్కూల్‌ను నల్లగొండకు తరలిస్తుంటే చోద్యం చూడడం తగదన్నారు. స్కూల్‌ను ఇక్కడే ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గాజుల సుకన్యశ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు ముద్దం విజయ్, చెనగాని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న చైర్మన్

నల్లగొండ టూటౌన్ : కలెక్టరేట్ ఎదుట గురువారం ఓ వ్యక్తి అకస్మాత్తుగా కిందపడి గాయాలపాలయ్యాడు. అటువైపు వెళ్తున్న మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అతడిని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి ఆ వ్యక్తిని ఓ ఆటోలో ఎక్కించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు. వైద్యులతో మాట్లాడి చికిత్స అందేలా చేశారు.

13న హైవే దిగ్బంధం

చిట్యాల : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజయవాడ-హైదరాబాద్ హైవే రోడ్డు దిగ్బంధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి శంకర్‌మాదిగ, బకరం శ్రీనివాస్ మాదిగ కోరారు. చిట్యాలలో గురువారం హైవే దిగ్బంధన కార్యక్రమ ప్రచార పోస్టర్లను వారు విడుదల చేసి మాట్లాడారు. ఎరసాని గోపాల్, నోముల పురుషోత్తం, ముదిగొండ వెంకటేశ్వర్లు, సోమయ్య, లింగస్వామి, అశోక్, యేసు పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

నకిరేకల్ : మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు గురువారం హైదరాబాద్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో చందుపట్ల, నెల్లిబండ గ్రామాల కాంగ్రెస్ ఎంపీటీసీలు ఇమడపాక లక్ష్మీవెంకన్న, బోయిళ్ల కిశోర్, నోముల ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కట్టంగూరు మండలం ఈదులూరు ఎంపీటీసీ తవిడబోయిన భవానిలు ఉన్నారు.




ఎంపీటీసీ లక్ష్మికి కండువా కప్పుతున్న మంత్రి

వేణుగోపాలస్వామి గుట్టపై రథోత్సవం

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామంలో గల శ్రీవారిజాల వేణుగోపాలస్వామి గుట్టపై జరుగుతున్న బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భద్రాచలం, సురేందర్, నాగరాజు, పరమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న దుదుకు లక్ష్మీనారాయణ

నల్లగొండ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి కేవలం రూ.6,229 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని, ప్రభుత్వం పునరాలోచించి రూ.20 వేల కోట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుదుకు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కళాశాలల నిర్మాణం కోసం అధిక నిధులు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన సైదులు, ఉపాధ్యక్షుడు బక్కతొట్ల వెంకన్నయాదవ్, శ్రీనివాస్, పగిళ్ల కృష్ణ, చొల్లేటి రవీంద్రచారి పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన

మర్రిగూడ : టీబీ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని శివన్నగూడ సర్పంచ్ చిట్యాల సబితాయాదగిరిరెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవడం, వ్యాధికి తగిన చికిత్స తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో టీబీ మండల అధికారి ప్రేమ్‌కుమార్, ఆరోగ్య మిత్రల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, దుర్గ, లక్ష్మీ, శోభ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున మాతృమూర్తి మృతికి సంతాపం

నల్లగొండ టౌన్ : సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాతృమూర్తి గురువారం మృతిచెందారు. ఆమె మృతిపై సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు.